RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 గురువారం 15 ఆగస్టు 2024 Digital Edition

# రైల్వే టికెట్ కౌంటర్ల వద్ద
## క్యూఆర్ కోడ్ డిజిటల్ చెల్లింపులు

మన సాక్షి గొంతుక డెస్క్



సికింద్రాబాద్: రైల్వే టికెట్ కౌంటర్ల వద్ద టికెట్ల కొనుగోలు ఇకపై సులభతరం కానుంది. క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేసే సదుపాయం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. దీంతో ప్రయాణికులకు టికెట్ కొనుగోలులో చిల్లర కష్టాలు తీరనున్నాయి. తొలుత ప్రధాన రైల్వే స్టేషన్లలోనే ఈ సదుపాయం ఉండగా.. ఇప్పుడు అన్ని స్టేషన్లకూ విస్తరించినట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది.రైల్వే స్టేషన్లలోని జనరల్ బుకింగ్, రిజర్వేషన్ కౌంటర్లలో క్యూఆర్ కోడ్ను ఉపయోగించి ఇకపై డిజిటల్ చెల్లింపులు చేయొచ్చని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఇందుకోసం అన్ని స్టేషన్లలోని టికెట్ విండో వద్ద ప్రత్యేక డివైజ్ను ఉంచుతున్నట్లు తెలిపింది. ప్రయాణికుడికి సంబంధించిన అన్ని వివరాలూ కంప్యూటర్లో ఎంటర్ చేశాక.. ఆ డివైజ్లో క్యూఆర్ కోడ్ ప్రత్యక్షమవుతుంది. దాన్ని యూపీఐ యాప్స్ వినియోగించి చెల్లింపులు చేయొచ్చు పేమెంట్ పూర్తవ్వగానే టికెట్ను అందిస్తారు.

# మనం చేసిన మంచిఎక్కడికీ పోలే



మన సాక్షి గొంతుక డెస్క్

మన ప్రభుత్వ హయాంలో మనం చేసిన మంచిఎక్కడికీ పోలేదని స్పష్టం చేశారు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి. ప్రతీ ఇంటికీ మనం చేసిన మంచి బతికే ఉందని, మేనిఫెస్టో అమలులో విశ్వసనీయతకు అర్థం చెప్పామన్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం (ఆగస్ట్14) యలమంచిలి, భీమిలి నియోజకవర్గాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా క్యాడర్కు దిశా నిర్దేశం చేశారు వైఎస్ జగన్.చంద్రబాబు ఇప్పుడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నట్లు చిత్రీకరిస్తున్నారని, మన ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు చంద్రబాబు చేసిన అప్పులు ఉన్నాయని, వాటికి వడ్డీలు కూడా ఉన్నాయనే విషయాన్ని వైఎస్ జగన్ మరోసారి గుర్తు చేశారు. ఆ సమయంలో కోవిల్లాంటి విషమ పరిస్థితులు వచ్చాయన్నారు. ఖర్చులు అనూహ్యంగా పెరిగినప్పుడు ఎలాంటి సాకులు చెప్పలేదని, శ్వేతపత్రాలతో నిందలు మోపే ప్రయత్నం చూపలేదని, కోవిడు సాకుగా చూపి ఎగ్గొట్టలేదన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

మనసాక్షి గొంతుక డెస్క్



అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను విజయవంతంగా ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. పది రోజుల పాటు సాగిన పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా ఆయనకు విమానాశ్రయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఉన్నతస్థాయి అధికారుల బృందంతో సాగిన ఈ పర్యటన తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ప్రత్యక్షంగా, పరోక్షంగా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులే లక్ష్యంగా సాగింది. 50 కిపైగా రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు, ముఖాముఖి సమావేశాల్లో పాల్గొని పై ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా నెట్ జీరో సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ వంటి అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, డేటా సెంటర్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలకు చెందిన కంపెనీలతో పాటు ఫార్మా, లైఫ్ సైన్సెస్, కాస్మటిక్స్, టెక్స్టైల్, ఎలక్ట్రిక్ వాహన రంగాలకు చెందిన అనేక కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు.

పెట్టుబడులకు తెలంగాణలో ఉన్న సానుకూలతలను వివరించారు. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రణాళికలను సోదాహరణగా సదస్సుల్లో వివరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యాలను తెలిపారు. ఈ పర్యటనలో పలు సంస్థలతో ఒప్పందాలు కుదరగా మరికొన్ని సంస్థలు పెట్టుబడులకు ఆసక్తిని వ్యక్తీకరించాయి.

# పిల్ల కాలువలు ఎప్పటికైనా
## సముద్రంలో కలవాల్సిందే: షర్మిల



మన సాక్షి గొంతుక డెస్క్

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తాజాగా రాజకీయాలపై స్పందించారు. వైఎస్ జగన్ మరోసారి అధికారంలోకి రారు అని జోస్యం చెప్పారు. జగన్కు ప్రజలు ఒకసారి అవకాశం ఇస్తే.. దాన్ని నిలుపుకోలేకపోయారని అన్నారు. ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, పోలవరంతో సహా విభజన హామీలను అన్నింటినీ జగన్ తాకట్టు పెట్టారని అన్నారు. పూర్తిగా మద్యపాన నిషేధం అని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే మళ్లీ 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేయడానికే అవుతుందని అన్నారు. రుషికొండ ప్యాలెస్లు కట్టుకోవడానికే అధికారంలోకి రావాలా? అంటూ ప్రశ్నించారు. కనీసం ప్రాజెక్టులకు జగన్ మరమ్మతులు కూడా చేయించలేదని వైఎస్ షర్మిల ఆరోపణలు చేశారు.ఇచ్చిన హామీలను.. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టిన జగన్ ఇక అధికారంలోకి రారు అంటూ వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. దేవుడు బంగారుపళ్లెంలో అన్నం పెట్టి ఇస్తే.. ఆ అవకావాన్ని దుర్వినియోగం చేసుకున్నారని అన్నారు. వైసీపీపై ప్రజలు నమ్మకం కోల్పోయారని అన్నారు. కాబట్టి వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తారని తాము అనుకోవడం లేదన్నారు. అలాగే.. వైసీపీని కాంగ్రెస్లో విలీనం చేస్తారనే ప్రచారంపై వైఎస్ షర్మిల స్పందించారు. పిల్ల కాలువలు ఎప్పటికైనా సముద్రంలో కలవాల్సిందే అన్ని వ్యాఖ్యానించారు. ఒక వేర వారు కాంగ్రెస్లో కలుస్తామంటే స్వాగతిస్తామని చెప్పారు. వైసీపీ చీఫ్ కాంగ్రెస్ చర్చలు జరిపిందనే వార్తలు అవాస్తవమని వైఎస్ షర్మిల చెప్పారు.

# ప్రపంచంతోనే పోటీ పడతాం.. పక్క రాష్ట్రాలతో కాదు
## కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక డెస్క్



అంతర్జాతీయ, జాతీయ స్థాయి కంపెనీలతో చేసుకునే ఒప్పందాలు ఎప్పటికప్పుడే కార్యరూపందాల్చేలా కొత్తగా తెలంగాణ ఇన్వెస్టర్స్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. టెక్నాలజీ, స్కిల్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో అపారమైన అవకాశాలున్న తెలంగాణలో పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వమే భరోసా ఇస్తుందని చెప్పారు. రాబోయే పదేండ్లలో తెలంగాణను 1ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం 'తెలంగాణ ది ఫ్యూచర్ స్టేట్ ' నినాదంతో ప్రజాప్రభుత్వం పకడ్బందీగా ప్రణాళికలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ ప్రపంచంతోనే పోటీపడుతుంది కానీ పక్క రాష్ట్రాలతో కాదని సీఎం అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తర్వాత నాలుగో నగరమైన ఫ్యూచర్ సిటీని ప్రపంచ అవసరాలు తీర్చగలిగేలా 'చైనా ప్లస్ వన్ కంట్రీ' స్థాయిలో ఉంటుందని చెప్పారు.దిగ్గజ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కోకాపేటలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉన్నతాధికారులు, కాగ్నిజెంట్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కాగ్నిజెంట్ సంస్థకు దేశంలోనే హైదరాబాద్ అతిపెద్ద కేంద్రంగా మారిందని, ప్రస్తుతం సుమారు 65వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని, తద్వారా తెలంగాణలో ఉద్యోగాలు కల్పించే రెండో అతిపెద్ద సంస్థగా కాగ్నిజెంట్ ఎదగడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందించారు. దావోస్ పర్యటనలో అంగీకారం కుదిరితే, కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కాగ్నిజెంట్ వారు హైదరాబాద్ లో నూతన క్యాంపస్ ఏర్పాటు చేయడం రికార్డు అని సీఎం అభినందించారు.శతాబ్దాల మనగడలో హైదరాబాద్ నేడు విశ్వనగరంగా ఎదిగిందని, దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ గారి మద్దతుతో ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం నేదురుమల్లి గారు ఐటీ పార్కుకు శంకుస్థాపన చేసిన నేపథ్యమే హైదరాబాద్ ను ఐటీలో మేటిగా నిలబెట్టిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలోగానీ, తెలంగాణ ఏర్పాటు తర్వాతగానీ పాలకులు హైదరాబాద్ విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టారని , ప్రస్తుత ప్రపంచ అవసరాల దృష్ట్యా తాము నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళుతుందని సీఎం తెలిపారు.పెట్టుబడుల సాధన కోసం ఇటీవల చేపట్టిన అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలు విజయవంతం అయ్యాయని, ఒక్క అమెరికాలోనే సుమారు 31వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబట్టగలిగామని, తద్వారా దాదాపు 30వేల ఉద్యోగాలు వస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా పెట్టుబడులు, ఒప్పందాల ప్రక్రియ కొనసాగుతుందని సీఎం అన్నారు. తెలంగాణకు మొత్తం మూడు వలయాలు ఉంటాయని, కోర్ అర్బన్ హైదరాబాద్ మొదటి వలయమైతే, రీజనల్ రింగ్ రోడ్డు వరకు ఉండే రెండోదైన సెమీ అర్బన్ వలయంలో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్, ఫ్యూచర్ సిటీ ఉంటాయని, ఇక మూడో వలయమైన రూరల్ తెలంగాణలోని గ్రామాలను ఆసియాలోనే ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ఐటీ రంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని అన్నింటితో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని ఐటీ మంత్రి తెలిపారు. తెలంగాణ యువతలో నైపుణ్యాలు పెంచి గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ప్రజాప్రభుత్వం సరికొత్తగా ఏఐ సిటీని నిర్మిస్తోందని, సెప్టెంబర్ లో ప్రతిష్టాత్మక ఏఐ గ్లోబల్ సదస్సును కూడా నిర్వహిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా
# దుష్ప్రచారం
## సీఎం మమతా బెనర్జీ



మన సాక్షి గొంతుక డెస్క్

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన సంచలనం సృష్టిస్తోంది. సీబీఐ ఈ కేసు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీనిపై స్పందించిన సీఎం మమతా బెనర్జీ ఆరోపణలను ఖండించారు."ఈ కేసులో అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వ తీరును కొందరు తప్పుపడుతున్నారు. మాకు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఇదంతా చేస్తున్నట్లు అర్థమవుతోంది. కావాలంటే నన్ను ఎంతైనా తిట్టండి.. కానీ, రాష్ట్రాన్ని దూషించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. ఈ కేసులో సీబీఐకి మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ కేసును త్వరగా పరిష్కరించాలని కోరుకుంటున్నా" అని దీదీ పేర్కొన్నారు.

# చిన్నారి అక్షితకు అండగా నిలిచి పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన-

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన 4 సంవత్సరాల చిన్నారి చిటికెల అక్షిత తండ్రి చిటికెల శ్రీనివాసులు కూతురు,పుట్టుకతో మూగ అమ్మాయి ప్రస్తుతం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 15,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో చిన్నారి అక్షిత చదువుకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్,పిఏసిఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్,తుమ్మ రమేష్, కనుక వెంకటయ్య మల్లేష్ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, సిద్ధగోని నరేష్ , తుర్కలపల్లి గ్రామస్తులు రామకృష్ణ ,శేఖర్ గౌడ్, నాగరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.


# సత్యంకు ఏదో ఒక నామినేట్ పదవి ఇచ్చి

## మరింత సేవ చేసే భాగ్యం కల్పించండి

**కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన్**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



సత్యం అంటేనే సేవ సేవఅంటేనే సత్యమన్న అని పేరు తెచ్చుకున్న వ్యక్తి మన,గుర్రం సత్యనారాయణ సత్యమన్న ఉమ్మడి,ఖమ్మం,జిల్లాలోగత,మూడు,సంవత్సరాలుగా ప్రతినెల,నిరుపేదలకు జి పి ఆర్ ట్రస్ట్ పేరుతో నిత్యవసర,సరుకులు సప్లై చేయడం జరుగుతున్నది అలాగే,జిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని,ప్రతి మారుమూల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు,నిర్వహిస్తుంటారు ఎవరైనా ఆపదలో ఉన్నారని,తెలిస్తే తనకు తోచినంత సహాయం చేయడంలో,ఏనాడు ఎనకాడ లేదు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో,ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా వెనకాడకుండా,ముందుండి నడుస్తున్న వ్యక్తి మన సత్యమన్న,కావున ఈ ప్రభుత్వం మన సత్యం అన్నకి ఏదైనా,ఒక నామినేట్ పదవి కట్టబెట్టి మరింత సేవ చేసే,భాగ్యం కల్పించాలని అదేవిధంగా మన ఖమ్మంపట్టణంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఎదురుగా,బ్రింద హాస్పిటల్ స్థాపించి నిరుపేదలకు ఉచిత,సేవలు చేస్తున్నారని కాంగ్రెస్ యువజన నాయకులుమంగీలాల్ చోహన్ తెలియజేసినారు

# భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రీమ్ రాజ్**

**ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలి**

**బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్**





మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు యదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్,బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ రాజేంద్రనగర్ బీజేపీ కన్టంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రీమ్ రాజ్, బీజేపీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి పాల్గొన్నారు జాతీయ భావం పెంపొందించుకొని దేశభక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశంపై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యదేశ్,శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు దేవేందర్,బీజేవైఎం మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్, మున్సిపాలిటీ అధ్యక్షులు వంశీ, శ్రీను యాదవ్ సిద్దులు, నర్సింగ్ సాయి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం

## రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న,బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్,బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రం లో తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామని, బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ లొ భారీ యాత్ర నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు.యువత దేశ భక్తి కలిగి ఉండాలి అనీ దేశానికి వ్యతిరేకంగా ఉన్నవారిని మన దేశంలో ఉండి పరాయి దేశానికి పొగిడే వారిని తరిమి కొట్టాలి అని పేర్కొనడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన దేశ విభజన గాయాల స్మారక దిన కార్యక్రమంలో పాల్గొని నాడు ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో,జిల్లా కార్యదర్శి వై. శ్రీధర్, మోద్ర కొమురయ్య,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ,మైనార్ దేవుర్పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యదేశ్,శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు దేవేందర్,బీజేవైఎం మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్, మున్సిపాలిటీ అధ్యక్షులు వంశీ,నర్కుడ సర్పంచ్ సునీగంటి సిద్దులు, బిజెపి నాయకులు ఎలాగని నగేష్ తదితరులు పాల్గొన్నారు.





# నేడు ముదురు మొగుడు

## ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం విడుదల




**మన సాక్షి గొంతుక**

**ప్రతినిధి/జనగామ(అగస్టు 14):**

జనగామ జిల్లా కేంద్రంగా ప్రారంబించిన కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ(సిసిసి జనగామ) యూట్యూబ్ ఛానల్ లో ఈనెల 15 న విడుదలకానున్న ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 1 తమ్మినెల్ బుధవారం జనగామలో విడుదల చేశారు.గ్రామీణ నేపథ్యంలో ఒక సాదారణ కుటుంబం పరిస్థితులను ఇతివృత్తంగా చేసుకుని ఫిలిం కొనసాగుతుంది.కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను,నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, యాదగిరి,జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి,కొట్టె శ్రీలత,లగిశెట్టి ప్రభాకర్, పోషమ్మ,కొట బిక్షపతి,ఎల్లస్వామి తదితరులు నటించారు. త్వరలోనే పార్ట్ 2 కూడా విడుదల చేస్తామని, ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేస్తున్న ఈ షాట్ ఫిలిం అందరు వీక్షించాలని, లైక్,కామెంట్,షేర్ చేయాలని సబ్స్క్రయిబ్ చేసుకోవడం మరచిపోవద్దని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

# విధులను బహిష్కరిస్తున్నట్లు విద్యాధికారి కి వినతిపత్రం అందించిన అతిథి అధ్యాపకులు



**మన సాక్షి గొంతుక**

**ప్రతినిధి/జనగామ**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత తొమ్మిదిసంవత్సరాలుగా అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి ఈ విద్యా సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి రెన్యువల్‌రాకపోవడంతో పాటు ఎలాంటి సమాచారం లేనందువల్ల అతిథి అధ్యాపకుల రాష్ట్ర సంఘం

పిలుపుమేరకు వారి యొక్క విధులను బహిష్కరిస్తున్నట్లు అతిథి అధ్యాపకులు జనగామ జిల్లా విద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సమస్యలను పరిష్కరించి మమ్ములను ఆదుకోగలరని,పై సమాచారాన్ని అధికారులకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదయ్య,రణధీర్, శ్రీనివాస్,సిందుజ,స్రవంతి,సభిత,రాజు సత్యనారాయణ,మమత,వసంత తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన భాధ్యత

### మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు
### బీజేవైఎం జనగామా ఆధ్వర్యంలో సామూహిక జనగణమన గీతాలాపన



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన భాధ్యత అని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు.బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూపార్క్ వద్ద బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులు మరియు యువతీ యువకులతో సామూహిక జనగణమన గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలకు భారతజాతి మొత్తం సిద్ధమైనదని,ఈ వేడుకలను ప్రతి భారత పౌరుడు ఉత్సహంగా జరుపుకోవాలని పల్లె నుండి పట్నం వరకు సంబురాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా భరతమాత బానిస సంకెళ్లు తెంచడానికి నేతాజీ - షాహిద్ భగత్ సింగ్ - చంద్రశేఖర్ ఆజాద్ వంటి వీరయోధులు ఉరి కొయ్యలను ముద్దాడారని అన్నారు.వారిని మరియు వారి యొక్క త్యాగాలను నిరంతరం తల్చుకోవడం వారిని స్మరించుకోవడం మనయొక్క బాధ్యత అని అన్నారు.ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవం రోజు తమ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి సెల్ఫీలు తీసుకొని సామజిక మధ్యమాల్లో పంచుకోవాలని మరియు జాతి కోసం ప్రాణాలు అర్పించిన స్వతంత్ర సమరయోధులను పుష్పాంజలి ఘటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా,ఉడుగుల రమేష్,పవన్ శర్మ,నాయకులు పాల్గొన్నారు

# ఎన్.హెచ్.ఆర్.సి మండల కమిటీ అధ్యక్షులుగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం

### ఉత్తర్వులను అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గోవిందరావుపేట (ములుగు జిల్లా):**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్ఆర్.సి)గోవిందరావుపేట మండల కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సామాజిక ఉద్యమకారులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు.ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులను అందించినట్లు ఎన్నికల కన్వీనర్ కోడిపాక రవి తెలిపారు.ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా నియమితులైన సన్నగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు,జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి,బొచ్చు రాజేందర్, జిల్లా ఎన్నికల కన్వీనర్ కొడిపాక రవి,జిల్లా నాయకురాలు గోపు స్వరాజ్యలక్ష్మి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర,జిల్లా కమిటీల ఆదేశాల మేరకు నిస్వార్థంగా,నిజాయితీగా సేవ చేస్తానని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.త్వరలో పూర్తి మండల కమిటీతో పాటు గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామ కమిటీల నియామకం పూర్తి చేస్తానని అన్నారు.గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం పట్ల పలువురు సామాజిక ఉద్యమకారులు,పలు కుల,ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# మైనర్ బాలికపై అత్యాచారం అత్యంత దారుణం

కామాంధుడు కృష్ణారెడ్డిని కఠినంగా శిక్షించాలి

అబార్షన్ చేసిన రంజిత్ కుమార్ పై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలి

దళిత నాయకుడు ఎర్రోళ్ల జగన్



**రంగా రెడ్డి జిల్లా బ్యూరో /ఆగస్టు 14 మన సాక్షి గొంతుక )**

అభం శుభం తెలియని ఓ గిరిజన బాలికను మోసం చేసి గర్భవతిని చేసిన కామాంధుడు కృష్ణారెడ్డిని కఠినంగా శిక్షించాలని దళిత నాయకుడు ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు. గర్భం చేయడమే కాకుండా అబార్షన్ చేయించి ప్రాణాపాయస్థితికి తీసుకెళ్లడం అత్యంత దారుణం అన్నారు. అబార్షన్ చేసిన కొత్తూరు డాక్టర్ రంజిత్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బతుకుదెరువు కోసం కూలి నాలి చేసుకొనే ఒక మైనర్ బాలికను లోబరుచుకొని అత్యాచారం చేయడం దుర్మార్గమని వాపోయారు. ఇలాంటి వారిని సభ్య సమాసం క్షమించకూడదని చెప్పారు. వీరిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో తీరంగ ర్యాలీ.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ సుల్తానాబాద్( పెద్దపల్లి జిల్లా):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో స్వాత్రంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 600 మంది విద్యార్థులతోనే తిరంగా ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఫుల్ టైమర్ తోట లవణ్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమరయోధులనుంచి ఆధునిక భారత నిర్మాతల వరకు దేశభక్తికి నిర్వచనం ఒక్కటే.. అదే ప్రేమభావన. న్యాయకాంక్షను వ్యక్తీకరించే ప్రేమభావంతోటే బంకించంద్ చటోపాధ్యాయ సుజలాం సుఫలాం అంటూ ఈ నేల గురించి పాఠంశంలో పాడుకున్నారు. ఠాగూర్ జయహే జయహే' అంటూ దేశాలాపన చేశారు. మహమ్మద్ ఇక్బాల్ 'సారే జహాసే అచ్చా' అంటూ దేశ ప్రేమకు విశ్వజనీన నిర్వచనం ఇచ్చారు. లక్షలాదిమంది స్వాతంత్ర్య సమరయోధులు చివరి శ్వాస వరకు దేశంపట్ల ప్రేమతత్వంతోనే జ్వలించారు. మనిషి పట్ల ప్రేమ, నేలపై ప్రేమ, దేశమాతపై ప్రేమ, తమ స్వాతంత్ర్యంపై ప్రేమ.. ఇదే మన సమరయోధుల జ్ఞాపకాలకు శాశ్వతత్వం కలిగించింది. ఏడు దశాబ్దాల స్వాతంత్యం తర్వాత దేశం పట్ల ప్రేమ, దేశభక్తి తమ నిర్వచనం మార్చుకున్నాయేమో.. ప్రేమ స్థానంలో ద్వేషం, విభజనతత్వం రాజ్యమేలుతున్నాయేమో! ఇవన్నీ ఈ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంలో అవలోకించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అని అన్నారు..ఇవ్వాళ మన దేశభక్తి, నిజంగా ప్రేమకు సంబంధించిందేనా? అంతరాంతరాల్లో అవును అనిపిస్తున్నప్పటికీ ఎక్కడో సందేహం. కించిత్ అనుమానం.. మన దేశ ప్రేమ మన సోదరుల పైనే ద్వేషంగా మారుతోందా? ప్రేమ, ద్వేషం ఒకే నాణేనికి రెండు వైపులుగా ఉంటు న్నాయి. ఒకే హృదయంలో రెండు విరుద్ధ భావోద్వేగాలు కలిసి ఉంటున్నాయి. ఒక గణతంత్ర రాజ్యం మనగలిగేందుకు ఆస్కారమి వ్వని ఆనారోగ్యపరిస్థితి ప్రస్తుతం దేశంలో అలుముకుంటోంది. జాతి మూలాలను పెకిలిస్తున్న ఉగ్రవాదంతో ఏ దేశమైనా కాంతివేగంతో తలపడాల్సిందే. కానీ ప్రతీకారం కోసం ప్రతిజ్ఞ చేయడం మన దేశ భక్తి కారాదు. మానవత్వం కోసం పరితపిస్తున్నవారిని ద్వేషించడం మన భావజాలం కారాదు. ప్రజలందరూ నా కన్నబిడ్డలే అనే ఆశో కుడి తత్వాన్ని జాతీయ చిహ్నంగా మార్చుకోవడం సరీ. దేశం అంత రంగంలో ఆ భావన గుబాళించాలి. దీనికి భిన్నంగా కులం, మతం, రంగు, జాతి, తిండి, అలవాట్లు, సంస్కృతి భేదాల పట్ల మనం ప్రద ర్శించే ద్వేషభావం మన రిపబ్లిక్ లేక మన స్వాతంత్ర్య మూలాలనే పెకిలించివేస్తుంది. 78 సంవత్సరాల స్వాతంత్ర్యం దేశంముందు విసురుతున్న సవాలు ఇదే. అని అన్నారుఈ కార్యక్రమంలో విభాగ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ సోషల్ మీడియా కో కన్వీనర్, శ్రీపతి సాయి తేజ, కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా %ాఖీణ% కన్వీనర్ రిషి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు సందీప్, అభి, రాకేష్ వినయ్, సిద్ధార్థ నితిన్ అన్వేష్, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# హర్ ఘర్ తిరంగా - ఘర్ ఘర్ తిరంగా

**మన సాక్షి/గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిధి/విఠల్/ఆగస్టు14:**



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈరోజు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కెనడి ది మాగ్నెట్ స్కూల్ - మైత్రి నగర్ వద్ద ఉదయం 9 గంటలకు తిరంగా ర్యాలీ మొదలై రావు హై స్కూల్ - సంగీత్ నగర్ మీదుగా జనసిస్ స్కూల్ నుండి వయా కూకట్ పల్లి విలేజ్ మీదుగా మధ్యాహ్నం 12 గంటల వరకు పల్లవి మోడల్ స్కూల్ - గాయత్రి నగర్ వరకు పలు స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి కుక్కట్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు అనంత నాగరాజు గారి అధ్యక్షతన తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది, భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ వాదం, సమగ్రత , సమ భావనతో దేశం పట్ల కలిగే ఉన్న నిబద్ధతను చాటుతూ,దేశభక్తి భావాన్ని ప్రేరేపించడమే ఈ ర్యాలీ యొక్క నిర్వహణ అని తెలియజేస్తూ భారత్ మాతాకీ జై ! వందేమాతరం ! జై జవాన్ జై కిసాన్!! అనే నినాదాలతో విద్యార్థులంతా నినాదాలు చేస్తూ వీధులన్నీ తిరిగారు, ర్యాలీ అనంతరం విద్యార్థులకు అరటి పండ్లు మరియు బిస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్య ప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర బీజేవైఎం నాయకులు నాయినేని పవన్ కుమార్, మేడ్చల్ జిల్లా కో - కన్వీనర్ యంజాల పద్మయ, రాష్ట్ర ఓబీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు యంజల మల్లేష్, కూకట్ పల్లి డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు, పలు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హిందువులపై హింస ఆపాలి

### - దుర్గం అశోక్, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 14. (చెన్నూరు)**




బంగ్లాదేశ్ లో హిందూ దేవాలయాలపై, హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం రోజున బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తో పాటు బీజేపీ జైపూర్ మండల అధ్యక్షుడు దుగట రాజ్ కుమార్ అధ్యక్షతన జైపూర్ మండల బందుకు పిలుపునిస్తూ, క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ లోని హిందూ దేవాలయాలపై, హిందువులపై జరుగుతున్న దాడులు సమంజసం కాదని, హిందువులపై ఇలాంటి దాడులు సర్వ సమాజం సిగ్గు పడేలా ఉన్నాయని, తక్షణమే అట్టి దాడులను నిలిపివేయాలని ఆయన కోరారు.